**G7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాన మంత్రి మార్క్ కార్నీతో ప్రధాన మంత్రి భేటీ**

జూన్ 18, 2025

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కననాస్కిస్, ఆల్బర్టాలో G7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా నేడు కెనడా ప్రధాన మంత్రి గౌరవనీయులైన శ్రీ మార్క్ కార్నీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.

2. ఇటీవలి జరిగిన కెనడా సాధారణ ఎన్నికల తర్వాత ప్రధాన మంత్రి కార్నీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇరువురు నాయకుల మధ్య నిర్వహించబడిన మొదటి వ్యక్తిగత సంభాషణ ఇది. భారతదేశం-కెనడా సంబంధాలు మరియు భవిష్యత్తులో కొనసాగించే మార్గం పై సూటిగా మరియు భవిష్యత్ దృష్టితో సాగే చర్చలను నిర్వహించడానికి ఈ సమావేశం ఇరు పక్షాలకు ఒక అవకాశాన్ని అందించింది.

3. భాగస్వామ్య ప్రజాస్వామ్య విలువలు, చట్ట పాలనకు గౌరవం ఆధారంగా భారతదేశం-కెనడా సంబంధాల ప్రాముఖ్యతను  మరియు సార్వభౌమాధికారం మరియు ప్రాదేశిక సమగ్రత యొక్క సూత్రాలను నిలబెట్టడానికి నిబద్ధత గురించి నాయకులు పునరుద్ఘాటించారు.  ఆందోళనలు మరియు భావోద్వేగాలు, ప్రజల మధ్య బలమైన సంబంధాలు మరియు పెరుగుతున్న ఆర్థిక అనుబంధాల కోసం పరస్పర గౌరవం ఆధారంగా నిర్మాణాత్మక మరియు సమతుల్య భాగస్వామ్యాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు నొక్కిచెప్పారు.  ఈ సందర్భంగా, ఇరు పక్షాలు రాజధానులకు హై కమిషనర్ల ముందస్తు రాకతోపాటు, సంబంధంలో స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి సమతుల్యంగా మరియు నిర్మాణాత్మక చర్యలను తీసుకోవడానికి అంగీకరించాయి.

4. నమ్మకాన్ని పునర్నిర్మించడానికి మరియు సంబంధానికి వేగాన్ని తీసుకురావడానికి వివిధ రంగాలలో సీనియర్ మినిస్టీరియల్ అలాగే కార్యనిర్వాహక స్థాయి పరస్పర సంబంధాలను పునఃప్రారంభించడం యొక్క ప్రాముఖ్యతను నాయకులు నొక్కిచెప్పారు.

5. క్లీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కృత్రిమ మేధస్సు, LNG, ఆహార భద్రత, కీలక ఖనిజాలు, ఉన్నత విద్య, వలసలు మరియు సప్లై చైన్ స్థితిస్థాపకత వంటి రంగాలలో భవిష్యత్తు సహకారం కోసం అవకాశాల గురించి నాయకులు చర్చించారు.  స్వేచ్ఛాయుతమైన మరియు బహిరంగ భారత-పసిఫిక్‌ను ప్రోత్సహించడంలో వారి భాగస్వామ్య ఆసక్తిని వారు పునరుద్ఘాటించారు.  సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (CEPA) కోసం మార్గం సుగమం చేసే ఉద్దేశ్యంతో, ప్రారంభ పురోగతి వాణిజ్య ఒప్పందం

(EPTA) పై నిలిపివేయబడిన చర్చలను పునఃప్రారంభించడం యొక్క ప్రాముఖ్యత గురించి కూడా నాయకులు చర్చించారు.  ఈ విషయంలో మరింత నిమగ్నమై ఉండటానికి వారి సంబంధిత అధికారులను నియమించడానికి వారు అంగీకరించారు.

6.  G7 శిఖరాగ్ర సదస్సులో జరిగిన ముఖ్యమైన పురోగతిని ఇరువురు నాయకులు అంగీకరించారు మరియు వాతావరణ చర్య, సమగ్ర వృద్ధి మరియు స్థిరమైన అభివృద్ధి వంటి ప్రపంచ ప్రాధాన్యతల పై కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.

7. నాయకులు ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న లోతైన సంబంధాల గురించి ప్రముఖంగా పేర్కొన్నారు మరియు ఇరు దేశాల ప్రయోజనం కోసం ఈ జీవ వారధిని ఉపయోగించడానికి అంగీకరించారు.

8. నాయకులు పరస్పర సంబంధాన్ని కొనసాగించేందుకు అంగీకరించారు మరియు వీలైన తొందరలో మరలా కలుసుకునేందుకు ఆశాభావం వ్యక్తం చేశారు.

కననాస్కిస్
జూన్ 17, 2025